నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

గురువారం 04, ఏప్రిల్ 2024 పేజీలు - 8

# పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## కంట్రోల్ రూం ఏర్పాటు
## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆరబెట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వం మద్దతు ధర పొందాలన్నారు. రైతులకు సలహాలు, సూచనలు, సందేశాల కొరకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి సంబంధిత అధికారులతో రైతుల సలహాలు, సందేశాలపై నివృత్తి చేయడం జరుగుతుందని కంట్రోల్ రూమ్ నెం. 6281492368కు కాల్ చేయాలని తెలిపారు. ధాన్యం కేంద్రాల్లో వేసవి దృష్ట్యా రైతులు, హమాలీలకు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.

# 40రోజులు కష్టపడితే భువనగిరి పార్లమెంట్‌ను బీఆర్ఎస్ కైవసం

## – మాజీ మంత్రి హరీష్ రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు,రైతులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత నేరవేర్చడంలేదని బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. భువనగిరి పార్లమెంట్ సన్నాహక సమావేశం భువన గిరిలో నిర్వహించారు. ఈ సమావేశంనకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు, ఉమ్మడి జిల్లా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాటలాడుతు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకపోడ వాటిపై కాంగ్రెస్ లీడర్లు అబద్దాలు ఆడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచినారు.బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు ఈ 40రోజులు ప్రజలలోకి పోయి ఇచ్చిన హామీలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించినట్లైతే బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్ది అత్యదిక మోజార్టితో గెలిపించుకోగలుగుతామని ధీమా వ్యక్త పరిచినారు. ఇటివల దానం నాగేందర్,కడియం కావ్య,రంజిత్‌రెడ్డి,పట్నం సునీతలు పార్టీ మారడాన్ని ప్రజలు హర్షించడంలేదని తెల్పారు.వారిని ఓడించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెల్పారు.భువనగిరి పార్లమెంట్ అభ్యర్ది క్యామ మల్లేష్ బడుగు బలహీన వర్గాల నాయకుడని,ఎన్నో యేండ్ల రాజకీయ అనుభవం ఉన్నదని,అయనను పార్లమెంట్‌కు పంపాలని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్ది రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసి బహిష్కరించబడిన వ్యక్తి అని,అలాంటి వ్యక్తిని ప్రజలు కూడ గెలిపించరు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మిగతా 2లో

# ఈవీఎంల ర్యాండమైజేషన్



నల్గొండ జిల్లా బ్యూరో

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవిఎం) ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని ఆమె రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఏమైనా అనుమానాలు ఉన్నాయా అని జిల్లా కలెక్టర్ పార్టీ ప్రతినిధులను అడుగగా వారు ఎటువంటి అనుమానాలు లేవని సమాధానం ఇవ్వడంతో ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, ఈవీఎంల నోడల్ ఆఫీసర్ పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజ్, 6 నియోజకవర్గాల ఏఆర్వోలు హాజరు కాగా, రాజకీయ పార్టీల తరుపున బిజెపి అధికారి ప్రతినిధి లింగస్వామి, కాంగ్రెస్ ప్రతినిధి జూలకంటి సైదిరెడ్డి, టీఆర్ఎస్ అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య, బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్ సెక్రటరీ యార శ్రీను, తదితరులు హాజరయ్యారు.

# ఫిర్యాదులు అందిన వెంటనే సైబర్ వారియర్స్ చర్యలు తీసుకోవాలి

## సైబర్ వారియర్స్‌కి మొబైల్ ఫోన్, సిమ్‌కార్డుల అందజేత

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో



సైబర్ నేరాలకు బాధితులు 1930కు గాని సైబర్ క్రైమ్ పోర్టల్‌లో తక్షణమే నమోదు చేయాలన్నారు. సైబర్ నేరాలకు గురైన బాధితుల నుండి ఫిర్యాదు అందిన వెంటనే పోలీస్ స్టేషన్ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీస్ సైబర్ వారియర్స్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్‌లో వారిగా నియమించిన సైబర్ వారియర్స్ కి మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్స్ అందజేయడం అనంతరం జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్న తీరు, నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంట్, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకునే చర్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింకులు, మెసేజ్‌లు క్లిక్ చేయకూడదని, నకిలీ వెబ్‌సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు లాగేస్తున్నారన్నారు. ఇలాంటి మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేని యెడల్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కానీ ఎన్‌సిఆర్పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చున్నారు.

# అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తే కఠిన చర్యలు

- ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ - ధాన్యం కొనుగోలులో అధికారులు చేతివాటం ప్రదర్శించ రాదు

- వేసవికాలం దృష్ట్యా మంచినీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్




మునుగోడు, మేజర్‌న్యూస్ : అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తే కఠిన చర్యలుంటాయని ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో మండల సర్వ సభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రిపూట కొన్ని గ్రామాలలో అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్నారని పలువురు ఎంపీటీసీ సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన అయన ఐబీ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎవరైనా రైతులు చెరువు మట్టిని కావాలనుకుంటే ఉపాధి హామీ పథకంలో దరఖాస్తు చేసుకొని ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేసుకోవాలన్నారు. వేసవికాలం దృష్ట్యా గ్రామాలలో మంచినీటి ఏద్దడి రాకుండా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యాసింగి వరి ధాన్యానికి సంబంధించి కొనుగోలు కేంద్రాలలో కొంతమంది అధికారులు చేతివాటం ప్రదర్శించరాదని హెచ్చరించారు.కొంత మంది అధికారులు ధాన్యం కొనుగోలులో సిబ్బంది వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహారిస్తున్నారని మా దృష్టికి వచ్చిందని అది పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు. కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ మంచి నీళ్ళు రావడం లేదని పలువురు ప్రజా ప్రతినిధులు సభలో లేవనెత్తగా మిషన్ భగీరథ అధికారులను పలు సూచనలు చేసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎంపీపీ కర్నాటి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల తహసిల్దార్ ఎం.నరేందర్, మండల అభివృద్ధి అధికారి కే.పూజ, డిప్యూటీ తహసిల్దార్ నేలపట్ల నరేష్ పలువురు అధికారులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో మంత్రికి వినతి

వివరాలు 2లో

# ఎంపీ అభ్యర్థి చామల గెలుపు ఖాయం

## బూడిద నాగరాజు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భువనగిరి ఎంపీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అని కాంగ్రెస్ నాయకులు బూడిద నాగరాజు తెలిపారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ప్రకటించడం పట్ల మేముహర్షం వ్యక్తం చేశామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకుల సమన్వయంతో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో భువనగిరి, ఆలేరు, మునుగోడు, తుంగతుర్తి, నకిరేకల్, ఇబ్రహీంపట్నం, జనగామం నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త కష్టపడి లక్ష మెజార్టీతో గెలుపు సాధిస్తామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దేశ వ్యాప్తంగా ప్రజలు మార్పు రావాలి కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలేరు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులమంతా ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ గెలుపు కృషి చేస్తామని తెలిపారు.

# గాదరి కిషోర్ కుమార్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## సేవాదళ్ అధ్యక్షుడు కాసర్ల గణేష్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్ ఆధ్వర్యంలో గాదరి కిషోర్ వ్యాఖ్యలను ఖండించడం జరిగింది. గాదరి కిషోర్ కుమార్ బేషరతుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్, నలగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగెడ్ అరవపల్లి మండల అధ్యక్షుడు గైగుల్ల శ్రీను యాదవ్ ఉపాధ్యక్షులు నిమ్మనగోటి గణేష్ యూత్ కాంగ్రెస్ అర్వపల్లి టౌన్ అధ్యక్షుడు శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, నరేష్ పాల్గొన్నారు.

# భువనగిరి గడ్డమీద బిజెపి జెండా ఎగరడం ఖాయం

## – బిజెపి మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి గడ్డమీద బిజెపి జెండా ఎగరడం ఖాయం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సియ్య గౌడ్ గెలుపు కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్థానని పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలో అన్ని గ్రామాలలో బూత్ కమిటీలను ఏర్పాటు చేశమన్నారు. ప్రతి బూత్ కమిటీ సభ్యులందరూ కంకణబద్ధులై పని చేయుటకు సిద్ధంగా ఉన్నార న్నారు. కేంద్రంలో ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో అఖండ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అని స్పష్టం చేశారు.

# ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీల్లో భాగంగా బుధవారం నాడు మండల కేంద్రంలో గల శ్రీరామ ఫర్టిలైజర్స్, మని ఫర్టిలైజర్, దివ్య ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్, రైతు సేవా సహకారం సంఘంలను జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో ఈ పాస్ యంత్రంలో గల ఎరువుల స్టాక్ వివరాలు, గోదాములో గల స్టాక్ వివరాలను తనిఖీ చేయడం జరిగింది. అదే విధంగా రైతులకు ఎరువులను ఈ పాస్ యంత్రం ద్వారా మాత్రమే విక్రయించాలని డీలర్ లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వెంట ఏడిఏ శ్రీలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి వెంకన్న ఉన్నారు.

# సిఎంతో సమావేశం అయిన డా॥బి.సూర్యనారాయణ రెడ్డి



యాదాద్రిభువనగిరి సూర్యప్రతినిది : ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు మరియు భువనగిరి జిల్లా కేంద్రంలోని జాగృతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డా॥బి.సూర్యనారాయణ రెడ్డి హైద్రాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి గృహంలో కలసి పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలు ఎదుర్కోంటున్న సమస్యలను వివరించారు. ముందుగా విద్యార్దులకు రావాలసిన ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌లను విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు. యాజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలను వేంటనే పరిష్కరించాలని కోరారు.

# బహుమతులను ప్రదానం చేసిన సీనియర్ జర్నలిస్టు హమీద్ పాషా

భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా సామాజిక చైతన్య సమితి ఆద్వర్యంలో డిగ్రీ స్దాయి విద్యార్దినిలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలో గెలుపోందిన వారికి స్దానిక జాగృతి కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ మనిపాల్ రెడ్డి,సామాజిక చైతన్య సమితి అద్యక్షులు హమీద్ పాషా చేతుల మీదగా బహుమతులను అందజేసారు.



# 40రోజులు కష్టపడితే భువనగిరి పార్లమెంట్‌ను బీఆర్ఎస్ కైవసం

(మొదటిపేజీ తరువాయి)

100రోజులలో పూర్తి చేస్తామని చెప్పి,నేడు హామీలను అమలు చేయకపోగ,ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదని కుంటి సాకు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని, ప్రజలు దానిని గమనిస్తు ఉన్నారని,నేటికి మహిళలకు రూ॥2500,రైతులకు రూ॥2లక్షల రూణమాఫీ, వరికి రూ॥500భోనస్,రైతు బంద్ రూ॥15వేలు,తులం బంగారం, రూ॥4వేల నిరుద్యోగ బృతి,విద్యార్దులకు రూ॥5లక్షల బ్యాంక్ కార్డు అని చెప్పి మోసపు మాటలతో అధికారంలోకి వచ్చారని,రానున్న ఎన్నికలలో ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారని అన్నారు. అదే కేసిఆర్ అదికారంలోకి రాగానే రూ॥200 పింఛన్‌ను రూ॥1000చేసి రెండవ సారి వచ్చిన వెంటనే రూ॥2వేలు చేసిన ఘనత కేసిఆర్‌ది అని తెల్పారు.రైతులకు ఇచ్చిన ఏ హామీని కాంగ్రేస్ ప్రభుత్వం ఓట్లు అడిగే హక్కు వారికి లేదని అన్నారు.పార్టీ పిరాయింపులు కాదు.రైతులకు నీరు కోసం గెట్లు తెరవాలని అన్నారు.కాంగ్రేస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కోరారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు.గ్యాస్,పెట్రోల్,డిజిల్ ధరలు పెంచారని,2కోట్ల ఉద్యోగాలు అని చెప్పి మోసం చేపారని తెల్పారు.ఢీల్లిలో తెలంగాణ గళం వినిపించాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్ధి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరారు.తెలంగాణ ప్రయోజనాల కోసం పని చేసే ఏకైక పార్టీ కేవలం బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.కార్యరక్తలు ధైర్యంగా ఉండాలని,కేసిఆర్‌లాగున పోరాటాలను నిర్వహించాలని సూచించారు. తెలంగాణ ఉన్నంత కాలం,భూమి ఉన్నంత కాలం గులాబి జెండా జెండా ఉంటుందని తెల్పారు. ఈ కార్యక్రమములో జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి,తుంగతూర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, చిరుమూర్తి లింగయ్య,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్, బడుగుల లింగయ్య యాదవ్,కర్నె ప్రభాకర్, పోన్నాల లక్ష్మయ్య,చింతల వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రదాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# జిల్లా ఓబీసీ మోర్చా బిజెపి కోశాధికారిగా రాధరపు సత్తయ్య

## ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా కట్ట కృష్ణ నియామకం



చౌటుప్పల్ మేజర్ న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారిగా ఎస్ లింగోటం గ్రామానికి చెందిన రాధరపు సత్తయ్య, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఆరెగూడెం గ్రామానికి చెందిన కట్ట కృష్ణలను నియమిస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ బుధవారం వారికి నియామక పత్రాలు అందజేశారు. బుధవారం చౌటుప్పల్ మండల శాఖ కార్యవర్గ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాధరపు సత్తయ్య, కట్ట కృష్ణయ్యలు మాట్లాడుతే తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా డిఎల్ఎస్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బుగ్గ దేవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నం శివకుమార్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, మండల పార్టీ అధ్యక్షులు చినుకని మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి లగ్గోని పాండు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దున్న శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సూర్య దిన పత్రిక సీనియర్ పాత్రికేయులు దున్న శ్రీనివాస్ జన్మదినం సంధర్భంగా మండల కాంగ్రెస పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, పలువురు ప్రజా ప్రథినిధులు అధికారులు, మీడియా ప్రథినిదులు ,మిత్రులు ఫళు రాజకీయ పక్షాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిస్టు యూనియన్ లో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాక్షీమచారు.

# లారి ఢీకొని వ్యక్తి మృతి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ః కొండ మల్లేపల్లి శివారు సాగర్ రోడ్డులో లారీ ఢీకొని మృతి చెందడం జరిగింది. తేది 02.04.2024 మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో గ్రామ శివారులో సాగర్ హైవే దగ్గర శిరబోయిన లింగయ్య తండ్రి నరసింహ వయస్సు 55 సంవత్సరాలు శాకాశిపురం గ్రామం గుర్రంపోడు మండలం అను వ్యక్తి సాగర్ వైపు నుండి కొండమల్లేపల్లికి వస్తూ మార్గమధ్యలో తాను ప్రయాణిస్తున్న బస్సు రోడ్డు పక్కకు ఆపగా మృతుడు మూత్ర విసర్జన నిమిత్తం నడుస్తూ రోడ్డు దాటుతుండగా అదే సమయంలో సాగర్ వైపు నుండి వస్తున్న లారీ ఎపి04 టిడబ్ల్యూ6228 గల దాని డ్రైవర్ లారీని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి అదుపుచేయలేక మృతుడిని ఢీకొట్టగా తల పగిలి, రెండు కాళ్లు విరిగి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుమారుడు శిరబోయిన వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతుంది.

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మండల పరిధిలోని రామడుగు గ్రామంలో కరెంటు షాక్‌తో బర్రె చనిపోవడం జరిగినది. వివరాలలోనికి వెళితే పగిళ్ల లింగయ్య తండ్రి నరసయ్య రామడుగు నివాసి. రోజు లానే గేదెలు తోలుకొని వెళ్లడం జరిగినది. మధ్యాహ్నం సమయంలో కరెంటు షాక్‌కు గుర్రై 80000 రూపాయల బర్రె చనిపోవడం జరిగినది. ఎమ్మటే కరెంటు లైన్ ఇన్స్‌పెక్టర్ శంకర్ నాయక్ తెలియపరచగా. అతను వచ్చి ఏ విధంగా షాకు బర్రెకు కొట్టినది పంచనామా చేసుకొని వెళ్లిపోవడం జరిగినది. మేము చాలా పేద కుటుంబంలో ఉండి కూలి పని చేసుకొని బర్రెను కొనుక్కోవడం జరిగినది. అది మరణ వార్త విని బోరున వేడవడం జరిగినది అది చూసి రైతులు కంటతడి పెట్టడం జరిగినది. పై అధికారులు మా మీద దయ ఉంచి ఆర్థిక సాయం చేయగలరని వేడుకొనుచున్నాము.

# కాకతీయుల శిల్పాలను కాపాడుకోవాలి

### - ప్రాచీనతకు భంగం అంటున్న పురావస్తు పరిశోధకుడు శివనాగిరెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : 800 సంవత్సరాల నాటి కాకతీయుల శిల్పాలపై రంగుల వేసి ప్రాచీనతకు భంగం కలిగించవద్దని, రంగులు తొలగించి కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా, సీఈఓ, ఈమని శివనాగిరెడ్డి అన్నారు. మాల్ శివారులోనున్న గొడగండ్ల గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలోని సప్తమాతృకల శిలాఫలకం రెండు ముక్కలై, ఒకటి ప్రాకారం గోడకు బిగించి ఉండగా, మరొకటి మండప ద్వారానికి ఎడమవైపున బిగించి ఉన్నాయని, వాటిపై వేసిన నలుపు రంగు చరిత్రను చెరిపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆ విగ్రహాలను పరిశీలించిన. శివనాగిరెడ్డి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్, అంగిరేకుల గోపాల్, సభ్యులు ఇడుకుల రామ్మోహన్, కడారి జంగయ్య, గ్యారా ఉమా యాదయ్య, వెంకటయ్య, వంగూరు శ్యాంసుందర్, అర్చకులు వైద్యుల ప్రవీణ్ శర్మ, సత్యనారాయణ రెడ్డిలకు శిల్పాల చారిత్రక ప్రాధాన్యతను వివరించి అవగాహన కల్పించారు. శివనాగిరెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి

### రేగు బాల నరసయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్యకు యాదగిరిగుట్ట మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు కురుమ సంఘం నాయకులు ఘన నివాళులర్పించడం జరిగింది. దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో జరిగినటువంటి కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేగు బాల నరసయ్య మాట్లాడుతూ అనగారిన వర్గాల కోసం పేద బడుగు బలహీన వర్గాల కోసం పెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం కొనసాగించి అమరుడైనటువంటి దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్బండ్ పైన ఏర్పాటు చేయాలని ఆయన పుట్టి పెరిగినటువంటి ఉద్యమం నడిపినటువంటి జనగామ ప్రాంత వాసుడు కాబట్టి జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య జిల్లాగా పేరు పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. దొడ్డి కొమురయ్య గారి స్ఫూర్తితో యువత ముందుకు వచ్చి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ డైరెక్టర్ కలపెల్లి శ్రీశైలం, తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ ప్రెసిడెంట్ మచ్చ నరసింహ గౌడ్, ఓదుగుల బిక్షపతి, మండల కురుమ సంఘం నాయకులు జోగు శంకర్, మిర్యాల ఐలయ్య, ఒగ్గు మహేష్, కురుమ సంఘం యువ నాయకులు చిన్నం నవీన్, ఎడపల్లి రఘువరన్, ఎడపల్లి బాల నరసయ్య, తుర్కపల్లి మండల కురుమ సంఘం నాయకులు మాధవరం రాజయ్య, గుంటి బాల మల్లేష్, బిక్షపతి పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలి

### ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి




నూతనకల్, మేజర్‌న్యూస్ : వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,మండల వైద్యాధికారి కీసర ఆశ్రితలు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో వడదెబ్బకు సంబంధించిన లక్షణాలు జాగ్రత్తలపై అవగాహన కల్పించే కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.వేసవిలో వచ్చేఅధిక ఉష్ణోగ్రత, వేడి గాలుల కారణంగా తగిలి వడదెబ్బ, డిహైడ్రేషన్ వంటి వ్యాధులు సాధారణంగా వచ్చే వ్యాధులని వాటికి సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాపాయం కలుగుతుందని వారు అన్నారు. వడదెబ్బ లక్షణాలను వాటికి చేయవలసిన చికిత్సలను ఉపయోగించవలసిన పానీయాలను, పదార్థాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో ఇందిరా, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, ఆయా శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

### ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి




నూతనకల్, మేజర్‌న్యూస్ : వేసవిలో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రజాప్రతినిధులు జాగ్రత్త వహించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో సునీత, ఎంపీఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు, ఎంఈఓ రాములు నాయక్, ఏపీఎం కరుణాకర్, వైద్యాధికారి ఆశ్రిత, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం మంత్రి ఉత్తమ్‌కి వినతి

### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి, యూనియన్ అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి ఉత్తమ్‌కు విజ్ఞప్తి చేశారు. మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాదె రాము, జె నరేందర్, ఏ హరినాథ్, ఏ మల్లిఖార్జున్ ఎల్ దశరథరెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, జె వీరభద్రం, కె రాంబాబు, సీహెచ్ దామోదర్, సతీష్, లావుడ్యా రమేష్, అజయ్, షంషుద్దీన్, శ్రీనివాస్, రాము, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సూర్యాపేట జిల్లాకు నీరు ఇవ్వకుండా

# పాలేరుకు నీరు తరలించడం న్యాయం కాదు : కొల్లు

నడిగూడేం,మేజర్‌న్యూస్:సాగర్ ఎడన కాలువా నుండి వస్తున్న నీరు సూర్యాపేట జిల్లా గ్రామాలకు నీరు ఇవ్వకుండా పాలేరుకు నీరు తరలించడం న్యాయం కాదని టీడిఈపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరావు అన్నారు.బుధవారం నడిగూడేం మండల కేంద్రం లో ఆయన విలేఖరుల తో మాట్లాడారు.నీళ్ళు గ్రామాల నుండి తరలించుకొని వెళ్ళుతూ పైగా తూములు తెరిస్తే కేసులు పెడతామని అధికారులు బెదరించడాన్ని ఆయన ఖండించారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్ని గ్రామాల్లో చెరువులు నింపాలని డిమాండ్ చేసారు.అధికారుల తీరు ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టే విధంగా ఉందని విమర్శించారు.

# శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ మాత జాతర ప్రారంభం





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం సాగర్ హైవేపై ఉన్న శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ మాత జాతర ప్రారంభం జరిగింది. బుధవారము అమ్మవారికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వందలాది మంది దర్శించుకున్నారు. గురువారం బోనాలు, జాతరకు పలహారపు బండ్లు, వనవాసం, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 5వ తేదీ శుక్రవారం జాతర ముగింపు ఉంటుందని పీఠాధిపతులు తెలిపారు. గండికోట చంద్రశేఖర్ ఆలయ పూజారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారికి పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# దేవాలయాలలో దొంగతనానికి పాల్పడుతున్న నిందితుల అరెస్ట్

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో




నిందితుల వద్ద నుండి 3,50,000 రూపాయల విలువ గల 3.462 కేజిల వెండి ఆభరణాలు, 4 గ్రాముల బంగారు ఆభరణాలు, 41 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎ-1 కమ్మముపాటి బుచ్చయ్య తండ్రి లేట్ సాయిలు వయస్సు 53 సంవత్సరాలు, కులం గౌడ్, వృత్తి ఐకాన్ హాస్పిటల్‌లో వాచ్‌మెన్, ఎ-2 కూరెళ్ల సత్యనారాయణ తండ్రి భీష్మాచారి వయస్సు 52 సంవత్సరాలు కులం గోల్డ్ స్మిత్, వృత్తి జ్యువెలరీ షాప్ , గత కొద్ది రోజుల నుండి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అయిన కమ్మంపాటి బుచ్చయ్య తాను దొంగతనం చేసిన ఆభరణాలు తీసుకొని చండూర్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్తుండగా బుధవారం నాడు ఉదయం 7 గంటలకు కస్తాల్ ఎక్స్ రోడ్డు వద్ద చండూర్ ఎస్సై తన సిబ్బందితో వెహికిల్ చెకింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన కమ్మంపాటి బుచ్చయ్యను ఆపి తనిఖీ చేయగా స్వామి వారి ఆభరణాలు కనిపించగా అట్టి ఆభర ణాలు గురించి విచారణ చేయగా తాను చేసిన నేరం అంగీకరించి చండూర్‌లోని సంతాన సుబ్రహ్మణ్య స్వామి గుడి వద్ద దొంగతనం చేసిన ఆభరణాలు అని చెప్పి, అంతకుముందు చేసిన ఉడుతలపల్లి గ్రామంలోని కోదండరామస్వామి ఆలయంలో, తెరాట్‌పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గాంధే చెన్నకేశ్వర స్వామి గుడిలో, మునుగోడులోని కనకదుర్గమ్మ గుడి, నల్గొండ టౌన్‌ల గల గంధ వారిగూడెంలో ఉన్న కనకదుర్గమ్మ గుడి, కతాల్ గూడాలోని ఆంజనేయ స్వామి గుడిలో చేసిన దొంగతనాలను ఒప్పుకున్నాడు. ఇట్టి దొంగతనం చేసిన కొన్నింటిని అతను కిరాయికి ఉంటున్న ఇంట్లో దాచినాడని, మరికొన్నింటిని కూరెళ్ల సత్యనారాయణకు అమ్మినట్లుగా ఒప్పుకున్నాడు. ఈ ఇద్దరు నేరస్తులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం నల్గొండ కోర్ట్ నందు హాజరు పర్చనైనది. ఇట్టి కేసును నల్గొండ డిఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో చేధించిన చండూర్ సిఐ వెంకటయ్య, సిసియస్ సిఐ మహాలక్ష్మయ్య, చండూర్ ఎస్ఐ సురేష్, ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# బిజెపి కార్యకర్తలు సైనికులుగా పని చేయాలి

## - కాసం వెంకటేశ్వర్లు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలలో బిజెపి అభ్యర్థులు గెలుపొందాలంటే బిజెపి కార్యకర్తలు సైనికులాగున పని చేయాలని బిజెపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జ్ కాసం వెంకటేశ్వర్లు అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా మొదటి కార్యవర్గ సమావేశం జిల్లా బిజెపి అద్యక్షులు పాశం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా క్లస్టర్ ఇంచార్జ్ కాసం ముఖ్య అతిథిగా పాల్గొని మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకోవాలంటే ముందుగా భువనగిరి పార్లమెంట్ మొదటి ఫలితం రావాలంటే కార్యకర్తలు సైనికులుగా కృషి చేయాలని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాటలాడుతు ముందుగా జిల్లాలోని నూతనంగా వివిధ భాధ్యతలను తీసుకున్న,మండల అధ్యక్ష,కార్యదర్శులకు శుభాకాంక్షలు తెల్పారు.పార్లమెంట్ పరిదిలోని ప్రతి బిజెపి మరియు అనుబంద సంఘాల నియకులు, కార్యకర్తలు పార్లమెంట్ స్థానం గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవిందర్, కడమంచి రమేష్, దాసరి మల్లేశం,కర్నాటి ధనంజయ్య,వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్,ఏలా చంద్రశేఖర్,సీఎం రెడ్డి,పార్లమెంట్ ఇంచార్జ్ బందారపు లింగస్వామి,కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి,నగరకంటి మొగులయ్య,పడాల ప్రియదర్శిని,ఎన్నం శివకుమార్,ఆశోక్ గౌడ్,చందా మహేందర్ గుప్తా,దినపల్లి శ్యాంసుందర్ రెడ్డి,పట్నం శ్రీనివాస్,భువనగిరి మున్సిపాల్ వైస్ చైర్మన్ మాయ దశరథ తదితరులు పాల్గోన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనది

## చౌటుప్పల్ తహసిల్దార్ ఎస్ హరికృష్ణ

చౌటుప్పల్ మేజర్ న్యూస్ః ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైందని, ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు నైతిక బాధ్యతగా ఓటు వేయాలని చౌటుప్పల్ తహసిల్దార్ ఎస్ హరికృష్ణ తెలిపారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాక్ పోలింగ్(నమూన ఎలక్షన్) కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మండల తహసిల్దార్ ఎస్ హరికృష్ణ , మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కన్వీనర్ మద్దిలేటి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నలంద డిగ్రీ కళాశాలలో ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన విద్యార్థులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన మద్దిలేటి మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ప్రజాస్వామ్యాన్ని కాపాటే ఓటు అనే అస్త్రాన్ని అందరూ వినియోగించుకునేలా ఓటుపై ప్రతి ఒక్కరి అవగాహన కల్పించేలా అనేక కార్యక్రమాలు యూనివర్సిటీ వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ కృష్ణకుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ లింగస్వామి, డైరెక్టర్స్ వాలుగొండ శ్రీనివాస్, సిలివేరు దుర్గయ్య, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వాత్సల్య ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 24వ సంబరాలు






భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని వాత్సల్య ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 24వ సంబరాలు స్వర్గీయ దరిపల్లి ఆనంతరాములు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముక్య అతిధులుగా చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గోన్నారు. ముందుగా స్వర్గీయ దరిపల్లి ఆనంతరాములు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఆనంతరం సంబరాలను నిర్వహించారు. చైర్మన్ నవీన్ కుమార్ మరియు కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్ మాటలాడుతు మాటలాడుతు స్వర్గీయ ఆనంరాములు నెలకోల్పిన విద్యా సంస్దల ఘనిగా అబివర్ణించారు. వారు విద్యా సంస్దలను నెలకోల్పి ఎందరో విద్యార్దులను ఉన్నత స్దితికి తీసుకుపోయిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు. నేడు ఎంతో మంది విదేశాలలో స్దిరపడినారని అన్నారు. వారు మన మధ్య భౌతికంగా లేకపోయినప్పటికి వారి ఆశయాలు విద్యార్దుల రైపంలో మన మద్యనే ఉంటాయని అన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూలో వాత్సల్య విద్యార్దులకు 100శాతం ఉద్యోగాలు వచ్చేల కృషి చేస్తున్నామని తెల్పారు. ఆనంతరం విద్యార్దులు ఆటపాటలతో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో వాత్సల్య ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సురేష్, జిలకర సురేష్,బద్దిగం వెంకటేశ్వర్‌రెడ్డి,మధిర పరమేశ్వరి,అర్జున్,రాణా ప్రతాప్, కరుణాకర్,రాజు,కొంక రేఖ, నాగ మల్లేష్, డా॥మొటిలిచర్ల ప్రదీప్,నరేందర్‌రెడ్డి, వెంకటేష్, రామాంజనేయులు, ప్రగతి, గోపాల కృష్ణ,ఉమా,శంకర్ పాల్గోన్నారు.

# ఆధార్ సేవలను వినియోగించుకోవాలి

## నేరేడుచర్ల ఎస్సై అజ్మీరా రవీందర్ నాయక్

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ఆధార్ అప్డేట్ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని నేరేడుచర్ల ఎస్సై అజ్మీర్ రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల పట్టణంలోని పోస్ట్ ఆఫీస్‌లో ఎస్సై రవీందర్ నాయక్ ఆధార్ సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలందరికీ ఆధార్ కార్డు ఎంతో ముఖ్యంగా మారిందని అన్నారు. ఎలాంటి సేవలు వినియోగించుకోవాలన్నా, ప్రభుత్వ పథకాలు అమలు కావాలన్నా ఆధార్ తప్పనిసరి అయిందన్నారు. మండల ప్రజలందరూ పోస్ట్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ అధికారులు వీరారెడ్డి, దయాకర్, ఆధార్ సెంటర్ నిర్వాహకుడు సురేష్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన బ్రహ్మోత్సవాలు

## ఉదయము హోమాలు, సాయంత్రము ఉత్సవమూర్తులకు శోభయాత్ర

## కొండపైన వెంకటేశ్వర స్వామి వ్రతాలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు ముగిసినాయి. గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర్‌నగర్ కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆవాహిత హోమము, మూల మంత్ర హోమము, చక్ర తీర్థము, మహా పూర్ణాహుతి, అనంతరము భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి భోజనం ఏర్పాట్లు చేశారు. ఆశ్రమం నుంచి వచ్చిన స్వామీజీలు భక్తులకు భగవంతుని సూక్తులను వివరించారు. సాయంత్రం కొండపై నుంచి తీసుకొచ్చిన ఉత్సవమూర్తులకు శోభాయాత్ర నిర్వహించారు. జాతర ఏర్పాట్ల సందర్భంగా గత ఏడు రోజులుగా బ్రహ్మోత్సవాలు నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ ఊర లక్ష్మణ్‌కు ఆలయ ధర్మకర్తలకు భక్తులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులను స్వామీజీలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, ఆలయ ధర్మకర్తలు మద్దెల కృష్ణ, గడ్డం ఆంజనేయులు, కే.జంగయ్య, నారాయణ చారి, వేణుగోపాల గుడి చైర్మన్ అంగిరేకుల గోపాల్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, ప్రజా ప్రతినిధులు, దాతలు తదితరులు ఉన్నారు.

# దళిత స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాంచాలని మంత్రికి వినతి



నేరేడుచర్ల మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పెంచికల దిన్నె గ్రామంలో గత 100 సంవత్సరాల పైబడిన దళితుల స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించి అట్టి భూమిని పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మాత్యులు గౌరవ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి వినతి పత్రంతో కోరిన నేరడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్యూరి భార్గవ్ సైదులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెంచికల్ దిన్నె గ్రామంలో దళితుల స్మశాన వాటిక అన్యక్రాంతమవుతుందని ఉన్నత అధికారులకు పలుమార్లు వినతిపత్రంతో కోరినా ఎటువంటి స్పందన చూపించలేదని ఆయన అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన 200 కుటుంబాల మాదిగల స్మశాన భూమికి రక్షణ కల్పించి హద్దురాళ్లతో కాంపౌండ్ వాల్ నిర్మించి అట్టి భూమిని పరిరక్షించాలని గౌరవ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుల మురళి, గ్రామ పదవ వార్డ్ మెంబర్ వల్దాసు వేణు, మూడో వార్డ్ మెంబర్ కొత్తపల్లి యేసు, సిద్దపంగా సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సిద్దపంగా అర్కె, సిద్దపంగ మట్టయ్య, గ్రామ మాదిగలు జీవన్, రాజేష్, రాము, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ కలరింగ్ స్కెచ్ కార్టూన్ కొలాజ్ హ్యాండ్ రైటింగ్ పోటీల్లో

# మునగాల విద్యార్థికి ప్రథమ బహుమతి

## వరల్డ్ కలరింగ్ స్కెచ్ కార్టూన్ కొలాజ్ హ్యాండ్ రైటింగ్ పోటీల్లో మెరిసిన గట్టు శశి మేఘన్



మునగాల,మేజర్‌న్యూస్:ముంబాయ్ రంగోత్సవ్ కాంపిటేషన్ సంస్థ ఆధ్వర్యం లో ప్రపంచ స్థాయి ఆర్ట్ కాంపిటేషన్ స్కెచ్ (కార్టూన్ కొలాజ్ హ్యాండ్ రైటింగ్)పోటీల్లో మునగాల కు చెందిన గట్టు శశి మేఘన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి పొందాడు. ఈ సంధర్బంగా హుజోర్‌నగర్ టిఎస్‌డభ్యు్లఎస్ ఆర్ బాలుర పాఠశాల లో పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి పాఠశాలకు పేరు తెచ్చిన శశి మేఘన్ కు ప్రొత్సాహక బహుమతిని అందజేసారు. శశి మేఘన్ ఆ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. అనంతరం శశి మేఘన్ మాట్లాడుతు తాను విజేతగా నిలిచేందుకు ప్రొత్సహించిన టీచర్ నాగ జాన్ సూరేపల్లి కి ధన్య వాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో శశి మేఘన్ తండ్రి గురుమూర్తి, తల్లి చంద్ర కళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## నాగాయిపల్లి తండాలో

# చలివేంద్రంను ప్రారంబించిన నరేందర్ నాయక్




తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని నాగాయిపల్లి తండాలో ప్రజల సౌకర్యార్ధం గ్రామానికి చెందిన యువకుడు ధరావత్ నరేందర్ నాయక్ చలివేంద్రంను ప్రారంబించారు.ఈ సందర్బంగా నరేందర్ నాయక్ మాటలాడుతు రానున్న రోజులలో ఎండలు వీపరితంగా రాబోతున్నాయని,వాటి నుండి ప్రజలను రక్షించడం కోసం తమ వంతుగా గ్రామములో చలివేంద్రంను ఏర్పాటు చేసినట్టు తెల్పారు.ఈ చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అన్ని ధానాలలో కన్న అన్నదానంతో పాటు నేడు నీటి దానం కూడ ఎంతో గొప్పది అని అన్నారు. ఈ కార్యక్రమములో రాజు నాయక్,మంగ్య నాయక్,ప్రవీణ్ నాయక్, వెంకట్ సోను,పాండు, వెంకటేష్, రమేష్, రాజు, వీరేష్, మోహన్, లింగ, నరసింహ, జగన్, హరు తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం మహిళా అధ్యక్షురాలుగా కొండే కోటీశ్వరి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం మహిళా అధ్యక్షురాలుగా కొండే కోటీశ్వరిని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నియామక ఉత్తర్వులను బుధవారం




జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం మహిళా అధ్యక్షురాలు కొండే కోటీశ్వరి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల, మహిళల, బీసీల హక్కులకై తాను నిరంతరం పోరడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య నీలం వెంకటేష్, రాజేందర్, జిల్లపల్లి, అంజి, రాందేవ్, బుద్ద సురేష్, మార్గం శివ, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యాలు

## లారీ నడుపుతూ జీవనం సాగిస్తూ

## ఇటు ప్రభుత్వ ఉద్యోగం





హుజూర్‌నగర్ మేజర్ న్యూస్ ః సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన మధిర శ్రీనివాస్ రెడ్డి, షేక్ లతీఫ్‌లు ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పోలీస్ ఉద్యోగాలలోని ఫైర్ డిపార్మెంట్‌లో ఆపరేటర్‌గా జిల్లా టాప్ ర్యాంకులు సాధించారు. వీరు చదువుకున్న చదువుకి చేసి పనికి సంబంధం లేదు. ఇరువురు సామాన్య కుటుంబం, పేదరికం చుట్టూ ఉన్న ఆర్థిక సమస్యలు ఇలాంటి పరిస్థితుల్లో వీరిద్దరూ లారీ డ్రైవర్‌గా పనిచేస్తూనే మిగిలిన సమయంలో పట్టుదలతో నిరంతరం చదువుతూ ఈ ఉద్యోగం సాధించి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారు. ఇలా మట్టిలో మాణిక్యాలకు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం పట్ల వీరి కుటుంబ సభ్యులే కాకుండా మిత్రులు, బంధువులు ప్రశంసించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఉత్తమ్



హుజూర్‌నగర్ మేజర్ న్యూస్ః తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జర్నలిస్ట్ కోల నాగేశ్వర రావు ప్రథమ కుమార్తె కోలా ఉదయభాను-పోటు ఉపేందర్ ల వివాహం సందర్భంగా బుధవారం పట్టణంలోని వారి నివాసంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర జల వనరుల, పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఈ కార్యక్రమంలో అజీజ్ పాషా, దొంతగాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు

## రవీందర్‌ను సన్మానించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్



భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ః ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జూకంటి రవీందర్‌ను వారి కార్యలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆద్వక్షులు శానూర్ బాబా ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమములో జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, ఆలేరు మండల ఆధ్యక్షులు చింతకింద వెంకటేశ్వర్లు పాల్గోన్నారు.

## పల్లె రామిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు

### పల్లె రామి రెడ్డి మృతి భాధాకరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి







మునగాల, మేజర్‌న్యూస్ : పల్లె రామి రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు అని భారీ నీటి పారుదల శాఖా మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని నారాయణ గూడేం లో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదం లో మృతి చెందిన పల్లె రామి రెడ్డి సంతాప సభ లో ఆయన మాట్లాడారు. రామి రెడ్డి మృతి భాధాకరం అన్నారు. రామి రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. రామిరెడ్డి ఆశయాలను సాధించాలన్నారు. రామి రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. ఈకార్యక్రమం లో టీపీసీసీ డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, కోదాడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి నాగి రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కి ఘన నివాళులు





చండూర్ మేజర్ న్యూస్ః బడుడు, బలహీన వర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో, ఆయుధ సంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ఘన నివాళులు అర్పించారు. జోహార్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్... భారతీయ జనతా పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ మాట్లాడుతూ పాపన్న ఆశయాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిల మనోహర్ రెడ్డి, సముద్రాల వెంకన్న, జిల్లా నాయకులు నకిరేకంటి లింగస్వామి గౌడ్, భూతరాజు శ్రీహరి, రావిరాల శ్రీను, తడకమళ్ల శ్రీధర్, గణేష్ కొల్లూరు వెంకన్న కటకం నరేష్ బొబ్బలి శివ పుల్లయ్య దూస గణేష్ చెరుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్లోరోసిస్ ఉద్యమకారుడి కూతురి వివాహం



మర్రిగూడ మేజర్ న్యూస్ః ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంచికట్ల సుభాష్ కూతురి వివాహం మండల కేంద్రంలో భారతి గార్డెన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఉద్యమకారులు, రాజకీయ కళాకారులు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వ్యవసాయ రైతును పరమార్శించిన బిజెపి నాయకులు

నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః కనగల్ మండలంలోని చర్లగౌరారం గ్రామంలో వ్యవసాయ రైతు నిమ్మల సత్తిరెడ్డి 5 ఎకరాల భూమిలో వరి సాగు పొట్ట దశలో ఉండగా బోరు నీరు అడుగంటిపోవడంతో రెండు ఎకరాల భూమి ఎండిపోవడం జరిగింది. ఈ వరి సాగుకు నీరు అందక రైతుకు సుమారు లక్ష రూపాయల పంట నష్టం వాటిల్లడంతో ఈ విషయం తెలుసుకుని తెలంగాణ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బిజెపి నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్‌మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూధన్ రెడ్డిలు సందర్శించడడం జరిగింది. వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక లింగస్వామి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారం రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు పులకరం భిక్షం, జిల్లా నాయకలు తిరందాస్ కనకయ్య, పల్లె ప్రకాశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నకిరేకంటి శంకర్, మండల ఉపాధ్యక్షులు నిమ్మల సుధాకర్ రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ, బూతు అధ్యక్షులు చిలకరాజు అరుణ్, రైతులు చేకూరి అంజిరెడ్డి, కొరిమీ నరసింహ, నిమ్మల చిన్న సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## పాలేరు జలాశయానికి సాగు నీరు చేరేందుకు సహకరించాలి

### తాసిల్దార్ హేమా మాలిని

నడిగూడేం, మేజర్‌న్యూస్ : పాలేరు జలాశయానికి సాగు నీరు చేరేందుకు సహకరించాలని తాసిల్దార్ హేమా మాలిని అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో మంచి నీటి సమస్యను పరిష్కరించేందుకు సాగర్ నీటి తో పాలేరు జలాశయం నింపేందు కు నీటి ని విడుదల చేసిందన్నారు. జలశయానికి నీరు చేరకుండా అడ్డు పడ వద్దని ఎవరు తూములు తీయ వద్దాన్నారు. ఎవ్వైరైనా కావాలని తూములు తీస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సయ్యద్ ఇమాం, ఎస్ఐ అజయ్ కుమార్, ఎన్ఎస్పీ అదికారులు ఉన్నారు.

## మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ ః భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, స్మృస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, స్మృలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, స్మృ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు. ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం "మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది" అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు ఆపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యాంగం నిర్ధేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఐకేపీ ధ్యానం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం పొడేటి సోమనరసయ్య కోరినారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని అన్నారం, సంగెం, కొత్తగూడెం, మచ్చతండ, సూర్యతండ, బండరామారంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధ్యానం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడినారు. రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2203, బీ గ్రేడ్ ధాన్యం రూ.2183 రేటును నిర్ణయించిందన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి ఓపీఎంఎస్ చేసి డబ్బులు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి గిరిబాబు, నర్సింగు, నర్మద, మడ్డి కృష్ణమూర్తి ఉప్పునూతల జయచంద్ర రెడ్డి, గడ్డం శివ, కొల్లూరు నరసయ్య, ఉప్పుల ఉప్పులయ్య, బయ్యలింగస్వామి, రేగటి వెంకన్న, కొల్లూరు లింగస్వామి, ఆకారపు ముత్తిలింగం, వెంకన్న, రేగటి పూలమ్మ, సంఘబంధం మిత్రులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

***శాలిగౌరారం :*** ధాన్యం కొనుగోళ్ల కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని డిపిఎం డి. మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో 175 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులను గుర్తించేందుకు ఐరిష్ కెమెరాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి లారీల ద్వారా లిఫ్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జానకి, మార్కెటింగ్ సిఆర్‌పి శాంత, సీసీ బాలు, విబికె గీత, పద్మ, రైతులు పాల్గొన్నారు.

***చివ్వెంల :*** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తహసిల్దార్ కృష్ణయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని రోళ్లబండతండ గ్రామంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎ గ్రేడ్ 2203, బి గ్రేడ్ 2183 ధరను చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతుకు ఎలాంటి ఇబ్బంది క లగకుండా చూడాలని సంబం ధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిపిఎం లక్ష్మీ నారాయణ, ఏపియం రాంబాబు, ఆర్ఐ శ్రీనివాస్, సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులకత్రం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా పుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్‌ఐసీ, బీఎస్‌ఎన్‌ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ. 70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. "కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ "ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృాఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

***"జన గణ మన అధినాయక జయహే!***
***భారత భాగ్యవిధాతా!***
***పంజాబు సింధు, గుజరాత, మరాఠా***
***ద్రావిడ, ఉత్కళ, వంగ!***
***వింధ్య, హిమాచల, యమునా గంగ***
***ఉచ్ఛల జలధితరంగ!"...***

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృాఎతిక ముఖచిత్రాన్ని హృాఎద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందదు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృాఎతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని "ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. "ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హౌం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృాఎష్టిస్తున్నది.

"హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక.

# ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో మంత్రికి వినతి



కోదాడ, మేజర్ న్యూస్ : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు యూనియన్ నాయకులు పేర్కొన్నారు. టిడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, పడిశాల రఘు, గాంధీ, రాంబాబు, సీహెచ్ సురేష్, ఎం సురేష్, టి నాగరాజు, కె సైదులు, శ్రీకాంత్, లక్ష్మణ్, గోపాల్, రాము, నజీర్, కె వాసు, సంపత్, ఎల్.రమేష్, కె.నరేష్, శ్రీహరి, వేణుగోపాల్, లింగయ్య, బసవయ్య, శ్రీను పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## డి.ఎస్.పి శ్రీనివాసరావు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : సైబర్ జాగరుకత దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తిలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నందు జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్, తుంగతుర్తి పోలీసు అధ్వర్యంలో విధ్యార్ధులకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి హాజరై మాట్లాడినారు. సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజు, రోజుకు మితిమీరి పోతున్నాయని, వారి బారి నుండి తప్పించుకోవాలంటే అవగాహనే ఒక్కటే మార్గమని, విధ్యార్థులు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఇంట్లో పెద్దవారిని అప్రమత్తం చేయాల అని సూచించారు, అనవసరంగా అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, డబ్బులు ఫ్రీగా వస్తున్నాయి అంటే దాని వెనక ఏదో మోసపూరిత కుట్ర దాగి ఉందని గుర్తించాలన్నారు, సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే 1930 కాల్ చేసిగాని ఎన్.సి.ఆర్.బి పోర్టల్ నందు గాని రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ లక్ష్మినారాయణ, ఎస్సై ఏడుకొండలు, సైబర్ క్రైమ్ సిబ్బంది సైదులు, మహేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేలు ఇవ్వాలి

## జులకంటి రంగారెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కరువుతో వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ



సభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నల్లగొండ లోని జిల్లా కార్యాలయంలో కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ వడ్లను సకాలంలో కొనడం లేదని, కొనుగోలు కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా అధికారులను కోరారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంట వెంటనే కొనుగోలు చేయడం ద్వారా ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ యాసంగి నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల కింటాకు బోనస్ ఇవ్వాలని కోరారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధ వారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంట లకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 12,04,316.

# వార్డులో ఏ ఆపద వచ్చిన తాను ఉన్నాను అంటున్న పోలిశెట్టి అనిల్ కుమార్

భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో ప్రజలకు ఏ ఆపద వచ్చిన తాను ఉన్నాను అంటున్న మాజీ మున్సిపాల్ చైర్మన్,జిల్లా గ్రాంధాలయ డైరెక్టర్,పోలిశెట్టి ఫౌండేషన్ అధినేత పోలిశెట్టి అనిల్ కుమార్.కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ,కాలనీ పెద్ద మనిషి గోనేపల్లి మల్లేష్ గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న అనిల్ కుమార్ వారి ఇంటికి పోయి వారి కుటుంబ సభ్యులను పరామార్శి,ధైర్యం చేప్పి, తన "పోలిశెట్టి ఫౌండేషన్"ద్వార రూ॥10వేలను అందజేసారు.భవిష్యత్‌లో వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమములో పోలిశెట్టి సతీష్,కలకొండ శ్రీధర్, సాయి, అభినయ్, చందు, నారాయణ, భద్రి, బాలు, శివ తదితరులు పాల్గోన్నారు.





# కొండమల్లేపల్లికి చేరిన రాజ్యాంగ రక్షణ యాత్ర

## కొండమల్లేపల్లి మాలమహానాడు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ ః మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయా కర్ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు ఆధ్వర్యంలో ఏప్రిల్ 3న మహబూబ్‌నగర్‌లో ప్రారంభమైన రాజ్యాంగ రక్షణ యాత్ర 33 జిల్లాల్లో భాగంగా నేడు నల్లగొండ జిల్లాలో ప్రవేశించిన సందర్భంగా మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర నాయకులు పురుషోత్తం, సత్యనారాయణ, నాగరాజు మరియు ఇతర నాయకులకు నల్గొండ జిల్లా అధ్యక్షులు గోలి సైదులు, జిల్లా నాయకులు యేకుల సురేష్, మేడ సైదులు, దేవరకొండ డివిజన్ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వారు మాట్లాడుతూ న్యాయం, స్వేఛ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వాలు మూల స్థంభాలుగా మన భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ రూపోందిస్తే మన దేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ మనం నిర్మించుకున్నాం. కాని నేడ కేంద్ర ప్రభుత్వం పాలనలో మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం అవుతున్నాయి. జీవించే హక్కు, మాట్లాడే స్వేచ్ఛ కోల్పోతున్నాము. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యంగ హక్కు ఓటు అనే ఆయుధంతో బుద్ది చెప్పాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, పీడిత సామాజిక వర్గాలను సంఘటిత పరిచి రాజ్యాంగాన్ని రక్షిస్తూ మనువాద విదానాన్ని పాతర వేయడానికి జాతీయ మాల మహానాడు మా వంతు బాధ్యతగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్రను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నల్లగొండ జిల్లా నాయకులు యేకుల సురేష్, మేడ సైదులు, పెరుమాళ్ల హరి, చలి చీమల పర్వతాలు రెడ్డిమల్ల శ్రీను, రెడ్మిల్ల రవి, నూనె ప్రసన్న, సంజీవ, శ్రీను, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటాలి

## దొడ్డి కొమురయ్య కమిటీ అధ్యక్షులు సోమ్ రమేష్ కురుమ

బీబీనగర్,మేజర్,న్యూస్ః దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని దొడ్డి కొమురయ్య కమిటీ అధ్యక్షులు సోమ్ రమేష్ కురుమ అన్నారు.దొడ్డి కొమురయ్య 97వ జయంతి సందర్భంగా మండలకేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సోమ్ రమేష్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య భూమి కోసం,భుక్తి కోసం ఉద్యమాన్ని ప్రారంభించి తొలి అమరుడయ్యాడని తెలిపారు.రైతుల కోసం సాయుధ పోరాటం చేసిన మహా యోధుడని,రైతుల కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు.దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య కమిటీ గౌరవ అధ్యక్షులు జాన సత్యనారాయణ కురుమ,ప్రధాన కార్యదర్శి గుదే శ్రీశైలం కురుమ,మంగ అశోక్ కురుమ,కురుమ సంఘం మండల అధ్యక్షుడు సోమ ముత్యాలు కురుమ,భువనగిరి మార్కెట్ కమిటి డైరెక్టర్ చీర ఐలయ్య కురుమ,కురుమ సంఘం నాయకులు వీరబొయిన లక్ష్మీనారాయణ, పర్వతం శ్రీశైలం,జంగయ్య యాదవ్,నాయకులు మంచాల నరహరి తదితరులు పాల్గొన్నారు.

